teluguislam.net



# భార్య హక్కుల ప్రాముఖ్యత

## 64వ అంశం : చట్టపరంగా పురుష హక్కులు, స్త్రీ హక్కులు సమానస్థాయి గలవి

హజ్రత్ సులైమాన్ బిన్ అమ్ర్ బిన్ అహ్వాస్ (రజి) హజ్జతుల్ విదాలో దైవప్రవక్త (స) వెంటవున్న తన తండ్రి నుండి గ్రహించి చెప్పారు - దైవప్రవక్త (స) ఒక ప్రసంగంలో దైవస్తోత్రం చేసిన పిదప ప్రజలకు హితబోధ చేశారు. ఆయన ఒక హదీసులోని వృత్తాంతాన్ని కూడా తెలిపారు. (దాని ప్రకారం) దైవప్రవక్త(స) ఇలా అన్నారు: "ప్రజలారా! వినండి! స్త్రీల విషయంలో శ్రేయస్కరమైన మాటను ఆమోదించండి. వారు మీ వద్ద ఖైదీల మాదిరిగా ఉన్నారు. జాగ్రత్త! పురుషులకు స్త్రీలపై గల హక్కులు ఎటువంటివో స్త్రీలకు పురుషులపై గల హక్కులు (కూడా) అటువంటివే." - (తిర్మిజీ 1163. ఈ హదీసు హసన్ కోవకు చెందినది)[1]

## 65వ అంశం : భార్య హక్కులను నెరవేర్చటం తప్పనిసరి

మహాప్రవక్త ముహమ్మద్(స) తనకు ఈ విధంగా ఉపదేశించారని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ఆస్ (రజి) చెప్పారు. "ఓ అబ్దుల్లాహ్! నువ్వు పగటిపూట నిరంతరం ఉపవాసం ఉంటావనీ, రాత్రిపూట నిరంతరం దైవారాధనలో గడుపుతావని నాకు తెలిసింది (నిజమేనా?)". దానికి నేను 'అవును ఓ దైవప్రవక్త(స)!' అని చెప్పాను. అప్పుడాయన (స) ఇలా ఉపదేశించారు: "అలా చేయకు. ఉపవాసం కూడా ఉండు. (మధ్యలో) విడుస్తూ కూడా ఉండు. రాత్రిపూట ఖియామ్ (దైవారాధన) చేస్తూ ఉండు. (దాంతోపాటు) విశ్రాంతి కూడా తీసుకో. నీ శరీరానికి నీపై హక్కు ఉంది. నీ కళ్లకు నీపై హక్కు ఉంది. నీ భార్యకు నీపై హక్కు ఉంది." - దీనిని బుఖారీ పొందుపరిచారు.[2]

## 66వ అంశం : భార్య హక్కు ఇవ్వకపోవటం వినాశ సూచకం

మహనీయ ముహమ్మద్ (స) ప్రవచించారని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి) చెప్పారు: "మనిషిపై ఎవరి ఖర్చుల బాధ్యత ఉందో వారికి ఆ ఖర్చులు ఇవ్వకపోవటం అనే పాపం ఒక్కటి చాలు (అతను నాశనం కావటానికి!). దీనిని ముస్లిం పొందుపరిచారు.[3]

---

1. *సహీహ్ సుననె తిర్మిజీ లిల్ అల్‌బానీ, మొదటిభాగం-హ.నెం.929*
2. *కితాబున్నికాహ్- బాబు లిజౌజిక అలైక హఖ్ఖున్*
3. *కితాబుజ్జకాత్ - బాబు ఫజ్లున్నుఫ్కతు అలల్ అయాలి వల్ మమ్లూక్*

## 67వ అంశం : స్త్రీ హక్కు ఇవ్వకపోవటం మహా పాపం

మహనీయ ముహమ్మద్(స) ప్రవచించారని హజ్రత్ అబూహురైరా (రజి) తెలిపారు: "ఓ అల్లాహ్! నేను ఇద్దరు బలహీనుల హక్కును కాజేయటాన్ని నిషేధిస్తున్నాను. 1) అనాధ (హక్కు), 2) స్త్రీ (హక్కు)." (ఇబ్నుమాజా 3678.ఈ హదీసు హసన్ కోవకు చెందినది)[1]

## 68వ అంశం : హరించబడిన భార్య హక్కులను ప్రళయ దినాన భర్త చెల్లించవలసి ఉంటుంది

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం మహాప్రవక్త ముహమ్మద్ (స) ఇలా ప్రవచించారు: "ప్రళయ దినాన మీరు ఒండొకరి హక్కులను తప్పకుండా చెల్లించాల్సి వస్తుంది. (ఒకవేళ కొమ్ములుగల మేక కొమ్ములు లేని మేకను పొడిచి ఉంటే) కొమ్ములు గల మేక నుండి కొమ్ములు లేని మేక తరఫున ప్రతీకారం తీర్చుకోబడుతుంది." దీనిని ముస్లిం పొందుపరిచారు.[2]

## 69వ అంశం : భార్యపై అన్యాయానికి ఒడిగట్టరాదు

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం మహనీయ ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు: "పీడితుని ఆక్రందన నుండి తప్పించుకోండి. అగ్ని జ్వాల ఎలా వేగంగా పైకి లేస్తుందో అలాగే పీడితుని ఆక్రందన ఆకాశాన్నంటుకుంటుంది." దీనిని హాకిమ్ పొందుపరిచారు.[3] (సహీహ్ హదీసు)

---

*1. సహీహ్ సుననె ఇబ్నుమాజా లిల్ అల్‌బానీ, మొదటి భాగం-హ.నెం.2967*

*2. కితాబుల్ బిర్ వస్సిల - బాబు తహ్రీముజ్జుల్మ్*

*3. సిల్‌సిలతు అహాదీసుస్సహీహా లిల్ అల్‌బానీ, మూడవ భాగం- హ.నెం.870*